నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

మంగళవారం 3 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 3, 2023

JANAGAON

పేజీలు : 12
PAGES




హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి ఎర్రబెల్లి, చీఫ్ విప్ దాస్యం, వరంగల్ ఎంపీ దయాకర్, కుడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్

## శాంతియుత మార్గం సదా అనుసరణీయం

6లో

- అహింసా మార్గంలోనే గాంధీజీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు
- బాపూజీ స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ సాధించారు
- సీఎం వల్లే రాష్ట్రంలో గ్రామ స్వారాజ్యం కల సాకారం
- రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- జాతిపిత అడుగు జాడల్లో నడుద్దాం
- చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- పబ్లిక్‌గార్డెన్‌లో గాంధీజీ విగ్రహం వద్ద నివాళులు

శాంతియుత మార్గం సదా అనుసరణీయమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎంపీ పసునూరి దయాకర్, కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, కుడా చైర్మన్ సుందర్‌రాజ్, గ్రేటర్ కమిషనర్ రిజ్వాన్ బాషాతో కలిసి పబ్లిక్ గార్డెన్‌లోని గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాపూజీ స్ఫూర్తితోనే ప్రస్తుత సీఎం, ఆనాటి ఉద్యమ నేత కేసీఆర్ తెలంగాణ సాధించారని పేర్కొన్నారు. జాతిపిత అడుగు జాడల్లో నడుస్తూ రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం కలను ముఖ్యమంత్రి సాకారం చేశారని స్పష్టం చేశారు.

- హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 2



జనగామలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పాఠాలు బోధిస్తున్న టీచర్

# వేతన సంబురం..

**అంగన్‌వాడీ టీచర్లకు పీఆర్సీ**

- ప్రభుత్వ ఉద్యోగులతోపాటు వేతనాల పెంపునకు సర్కారు నిర్ణయం
- రిటైర్మెంట్ వయస్సు 65 ఏండ్లు
- విరమణ తర్వాత ఆసరా పింఛన్
- జిల్లాలో 677 మంది అంగన్‌వాడీ టీచర్లు, 626 మంది సహాయకులకు లబ్ధి
- సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

2లో

అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు తెలంగాణ సర్కారు తీపి కబురందించింది. త్వరలో ప్రకటించబోయే పీఆర్సీలో ప్రభుత్వ ఉద్యోగులతోపాటు వీరికి వేతన సవరణకు సంకల్పించింది. సమైక్య పాలనలో వివక్షకు గురైన అంగన్‌వాడీలను టీచర్లుగా గుర్తించి గౌరవించిన సీఎం కేసీఆర్ వేతనాలను మూడుసార్లు పెంచారు. జిల్లాలోని 12 మండలాల్లో మొత్తం 656 ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు, 39 మినీ అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో 640 మంది అంగన్‌వాడీ టీచర్లు, 37 మంది మినీ అంగన్‌వాడీ టీచర్ కం హెల్పర్లు, ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాల్లో 626 మంది హెల్పర్లున్నారు. త్వరలో అమలయ్యే పీఆర్సీలో వీరందరికీ వేతనం పెరుగనుంది. ఇప్పటికే అంగన్‌వాడీ టీచర్ల ఉద్యోగ విరమణ వయసును 65 ఏళ్లకు పెంచి సర్వీస్ బెనిఫిట్స్ కింద రూ.లక్ష, హెల్పర్లకు రూ.50 వేలు ఇచ్చేలా ఆదేశాలు జారీ అయ్యాయి. సర్కారు నిర్ణయంపై అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

*-జనగామ, అక్టోబర్ 2 (నమస్తేతెలంగాణ)*




నర్మెట మండల వాల్యతండాలోని అంగన్‌వాడీ కేంద్రం



గుమ్మడవెల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

## బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

- తెలంగాణకు సీఎం కేసీఆరే శ్రీరామరక్ష
- దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల పనులు
- విభజన చట్టం హామీలు విస్మరించిన మోదీ
- ఆరు పథకాలతో మభ్యపెడుతున్న కాంగ్రెస్
- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

8





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య, చిత్రంలో సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

## తెలియక చేసిన తప్పులు సరిదిద్దుకోవాలి

- ఖైదీలు సత్ప్రవర్తనతో శాంతియుతంగా మెలగాలి
- ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి
- జనగామ సబ్‌జైలులో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

8

## పార్టీ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి

- విపక్షాల ఆరోపణలను బీఆర్ఎస్ శ్రేణులు తిప్పికొట్టాలి
- ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

2



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య